వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 115 బుధవారం | 01 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5


# అసమ్మతి సెగలు

బీజేపీకి రాకేష్ రెడ్డి రాజీనామా

కాంగ్రెస్ అధిష్ఠానంపై రాఘవరెడ్డి తిరుగుబాటు బావుట

తూర్పు బరిలో బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా రాజనాల

8 లో..





2లో

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

రౌడీలు, గుండాలు మనకవసరమా..

ఊసరవెల్లిలా రంగులు మార్చేవారితో జాగ్రత్త

ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్




2లో


## 'పోచారం' అసెంబ్లీలో అడుగు పెట్టేనా..?

నేతల్లో సెంటిమెంట్ గుబులు

రెండోసారి గెలిచిన చరిత్ర స్పీకర్లకు లేదు

# బీజేపీ సైడైపోయిందా..?



వివరాలు 2లో..

మారుతున్న పరిణామాలతో నేతల్లో ఆందోళన

అభ్యర్థుల జాబితాలో కానరాని సీనియర్లు

బీఆర్ఎస్, కాంగ్రెస్ దూసుకుపోతున్నా పట్టించుకోని వైనం

## ఎగ్జిట్ పోల్స్‌లోనూ థర్డ్ ప్లేసే..

తెలంగాణలో కమలం వికసిస్తుందని, గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగురవేస్తామంటూ గొప్పగా ప్రకటించిన భారతీయ జనతా పార్టీ నేతలు సైడైపోతున్నారా..? అన్న ప్రశ్నకు అవుననే సమాధానం వస్తుంది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎత్తులు పైఎత్తులతో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎదుటి పార్టీని దెబ్బతీయడమే లక్ష్యంగా ప్రచారాలను కొనసాగిస్తున్నారు. వారికంటే మేమే బెటర్ అంటూ మాటల తూటాలు పేల్చుతున్నారు. అయితే అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు పోటీపడి ప్రచారాలు నిర్వహించడంతోపాటు గెలుపు తమదంటే తమదన్న రీతిలో సవాళ్లు విసురుకుంటున్నారు. ప్రజలు మావెంటే ఉన్నారంటూ ప్రచారాలు చేసుకుంటున్నారు. ఈ విషయంలో బీజేపీ మాత్రం పూర్తిగా వెనక బడిందనే చెప్పవచ్చు. వివిధ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్ పోల్స్ లోనూ బీజేపీ థర్డ్ ప్లేస్ లోనే నిలుస్తోంది. అయితే బీజేపీని దెబ్బ తీయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీనే తమ ప్రత్యర్థి అంటూ చెప్పుకోవడంతో కమలం పార్టీ మరింత బలహీనపడుతోంది. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

# బీజేపీ సైడైపోయిందా..?



**ఎగ్జిట్ పోల్స్‌లోనూ థర్డ్ ప్లేసే..**

**మారుతున్న పరిణామాలతో నేతల్లో ఆందోళన**

**అభ్యర్థుల జాబితాలో కానరాని సీనియర్లు**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ దూసుకుపోతున్నా పట్టించుకోని వైనం**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** తెలంగాణలో కమలం వికసిస్తుందని, గోల్కొండ కోటపై కాషాయం జెండా ఎగురవేస్తామంటూ భారతీయ జనతా పార్టీ నేతలు గతంలో గొప్పగా ప్రకటించుకున్నారు. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీనే అన్న పీక్ స్టేజికి తీసుకొచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందంటూ ఆశలు రేకెత్తించారు. పట్టణాలే కాదు గ్రామాల్లోకి కూడా ఆ పార్టీ బలంగా విస్తరించింది. దీంతో అన్ని వర్గాలవారు ఆ పార్టీకి అండగా నిలిచారు. యువత మొత్తం బీజేపీకే జై అన్నారు. పెరిగిన మైలేజీతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది ఇక బీజేపీనే అన్న ఊపు వచ్చింది. బీఆర్ ఎస్ పై ఉన్న వ్యతిరేకత కూడా బీజేపీకి కలిసొస్తుందని అందరూ భావించారు. ఆ తర్వాత ఏమి జరిగిందో కాని రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ ఊహించని రీతిలో అథమ స్థానానికి పడిపోయింది. బీజేపీ నేతలు ఒక్కొక్కరు క్రమక్రమంగా సైడైపోతూ వచ్చారు. ఎప్పుడేం జరుగుతుందో అంతుచిక్కని పరిస్థితి ఆ పార్టీలో నెలకొంది. దీంతో ఆ పార్టీ కోలుకోలేని స్థితికి చేరుకుంది.

## దూకుడు పెంచిన బీఆర్ఎస్, కాంగ్రెస్..

బీఆర్ఎస్ ముందుగానే సీట్లను ప్రకటించి ప్రచారంలో దూకుడు పెంచింది. రాహుల్, ప్రియాంకల రాకతో కాంగ్రెస్‌లో జోరు పెరిగింది. ఇకపోతే కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడేసేలా చేరికలకు బీఆర్ఎస్ పదును పెట్టింది. తమ పార్టీ నుంచి తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, రేఖా నాయక్ లాంటి ప్రముఖులు పోయినా పట్టించుకోలేదు. దానిని కప్పిపుచ్చుకునేందుకు పొన్నాల లక్ష్మయ్య, చెరకు సుధాకర్, టీడీపీ నుంచి రావుల చంద్రశేఖర్ రెడ్డి లాంటి వాళ్లను పార్టీలోకి కొత్తగా చేర్చుకుంది. కేసీఆర్ పంచన చేరడం ధృతరాష్ట్ర కౌగిలి అని చాలామంది గుర్తించారు. కొందరు గుర్తించలేక వాటేసుకుందామని వెళ్లి రుచిచూడ బోతున్నారు. వాడుకుని వదిలేయడంలో కేసీఆర్‌ను మించిన రాజకీయనేత దేశంలోనే లేదని చెప్పవచ్చు.

## ప్రతిష్టాత్మకంగా మారిన ఎన్నికలు..

రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు అందరికీ ప్రతిష్టాత్మకంగా మారాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఈసారి అధికారమే లక్ష్యంగా ఎత్తులు పై ఎత్తులతో దూసుకుపోతున్నాయి. ఈసారి ఎలాగైనా సరే హ్యాట్రిక్ కొట్టాలని బీఆర్ఎస్.. ఎట్టి పరిస్థితుల్లో సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని కానివ్వకూడదని కాంగ్రెస్, బీజేపీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో పలు ప్రముఖ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్ పోల్ తో పార్టీ అధినేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయ్. ఇప్పటి వరకూ విడుదలైన అన్ని సర్వేలు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారమంటూ తేల్చేశాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. ప్రచారంలో కొత్త ఎత్తులతో ముందుకు సాగుతోంది. ప్రజలకు తాము చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

## పోటీకి సీనియర్లు దూరం..

అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎంపీలతోపాటు సీనియర్లను బరిలోకి దించడంద్వారా విజయఖేతనం ఎగురవేయవచ్చని బీజేపీ అధిష్టానం భావించింది. అయితే రాష్ట్రంలో నెలకన్న పరిస్థితుల నేపథ్యంలో ఓటమి భయంతోనే సీనియర్లు పోటీకి దూరంగా ఉంటున్నారనే ప్రాచారం సాగుతోంది. స్వయంగా పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పోటీ నుంచి తప్పుకోవడం ఆ పార్టీకి మైనస్ గా మారింది. సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ కూడా పోటీకి దూరంగా ఉండటంతో కమలం పార్టీలో ఏం జరుగుతోందో అర్థం కాక కార్యకర్తలు, పార్టీ నేతలకు తలలు పట్టుకుంటున్నారు. అధిష్టానం నిర్ణయానికి భిన్నంగా సీనియర్లు, కీలక నేతలు లేకుండానే బీజేపీ తొలి జాబితా విడుదలైంది. రెండో జాబితాలోనైన సీనియర్లు ఉంటారా అన్నది ప్రశ్నార్థకమేనని తెలుస్తోంది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సీనియర్లు దూరంగా ఉండటం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఇక సీనియర్ నేత, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కూడా పోటీకి ఆసక్తి చూపట్లేదు. కారణాలేమైనా కానీ.. బీసీలను ప్రోత్సహించేందుకు బలమైన బీసీ నేతను బరిలోకి దింపుతానని చెబుతున్నారు. ఇక మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి విషయానికొస్తే.. తనకు బదులుగా కుమారుడికి మహబూబ్‌నగర్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక విజయశాంతి పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉంటున్నారు. అయితే.. కామారెడ్డి నుంచి పోటీచేసే అవకాశం ఇస్తే.. సీఎం కేసీఆర్‌పై పోటీచేస్తానని చెబుతున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సీనియర్లు పోటీ చేయకపోవడంపై గల్లీ నుంచి ఢిల్లీ వరకు పెద్ద చర్చే నడుస్తోంది. సీనియర్లు పోటీ నుంచి తప్పుకుంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని కేడర్ ఆందోళన చెందుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో అసలేం జరుగుతోందో తెలియక.. సీనియర్లు ఎందుకిలా చేస్తున్నారో అర్థం కాక బీజేపీ శ్రేణులు, నేతలు తలలు పట్టుకుంటున్న పరిస్థితి నెలకొంది. ముందుగానే అభ్యర్థులను ప్రకటించి.. బీఫామ్‌లు కూడా ఇచ్చేసి, మేనిఫెస్టో ప్రకటించి హుస్నాబాద్ నుంచి ఎన్నికల ప్రచారానికి సీఎం కేసీఆర్ శంఖారావం పూరించారు. ఇక అంతకుముందు నుంచే జాతీయ స్థాయి నేతలతో కాంగ్రెస్ ప్రజాక్షేత్రంలోకి వెళ్లడం, భారీ బహిరంగ సభలు నిర్వహిస్తోంది. మొదటి జాబితాను రిలీజ్ చేసిన హస్తం.. త్వరలో మిగిలిన అభ్యర్థులతో రెండో జాబితా రిలీజ్‌కు రంగం సిద్ధం చేస్తోంది. ఇక బీజేపీ కూడా తొలి జాబితాను రిలీజ్ చేసింది.. అయితే ఇందులో సీనియర్లు, ఆశావాహుల పేర్లు లేకపోవడం పలు అనుమానాలు, అంతకుమించి ఊహాగానాలకు తెరలేపుతోంది.

## ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ గాలి..

రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నిలకపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వివిధ సంస్థలు పోటిపడి సర్వేలు నిర్వహిస్తున్నాయి. తాజాగా ఇండియా టుడే-సీఓటర్ నిర్వహించిన సర్వేలోనూ కాంగ్రెస్‌దే హవా అని తేలిపోయింది. ప్రస్తుతం ఈ సర్వే పెను సంచలనంగా మారింది. తాజా సర్వేను బట్టి చూస్తే బీఆర్ఎస్ కు షాకేనని చెప్పుకోవచ్చు. అయితే.. బీజేపీ ఇప్పుడున్న పరిస్థితి నుంచి ఏ మాత్రం పుంజుకున్నా ప్రభావం ఉండదని సర్వే తేల్చేసింది. ఈ సర్వే ప్రకారం కాంగ్రెస్ 54 సీట్లు గెల్చుకుంటుందని చెప్పింది. బీఆర్ఎస్ 49 సీట్లకే పరిమితం అవుతుందని చెప్పింది. బీజేపీకి కేవలం 8 సీట్లు మాత్రమే గెల్చుకునే అవకాశం ఉందని తేల్చి చెప్పింది. ఇందులో కాంగ్రెస్ 39 శాతం, బీఆర్ఎస్ 38 శాతం ఓట్లను సాధిస్తుందిని కూడా తేల్చింది. అయితే ఈ సర్వేను నిశితంగా పరిశీలిస్తే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నువ్వా-నేనా అన్నట్లుగా పోటీ ఉందని స్పష్టంగా అర్థవుతోంది.

## మూడో జాబితాకు అధిష్ఠానం కసరత్తు

తెలంగాణ బీజేపీ అభ్యర్థుల మూడో జాబితాపై అధిష్టానం కసరత్తు చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నివాసంలో తెలంగాణ కోర్ కమిటీ భేటీ అయింది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, కిషన్ రెడ్డి, డీకే అరుణ సహ కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గురువారం బీజేపీ అభ్యర్థుల మూడో జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది. ఈరోజు సాయంత్రం బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంకానుంది. ఈ నేపథ్యంలో సీఈసీకి ముందు జేపీ నడ్డాతో కోర్ కమిటీ సభ్యులు మరోసారి భేటీ కానున్నారు. జనసేనకు ఇచ్చే స్థానాలు మినహా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు జరుగనుంది. అభ్యర్థుల ఎంపికపై కోర్ కమిటీ నివేదికను జేపీ నడ్డాకు కిషన్‌రెడ్డి అందించనున్నారు. రెండు రోజుల తరువాత జనసేనకు ఇచ్చే స్థానాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పొత్తులో భాగంగా జనసేనకు 8 లేదా 9 సీట్లను కేటాయించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# 'పోచారం' అసెంబ్లీలో అడుగు పెట్టేనా..?

**నేతల్లో సెంటిమెంట్ గుబులు**

**రెండోసారి గెలిచిన చరిత్ర స్పీకర్లకు లేదు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** సభాపతులుగా పని చేసిన వారు మళ్లీ అసెంబ్లీలో అడుగు పెట్టడం అన్నది జరగలేదు. ఈ సంప్రదాయం ఉమ్మడి ఏపి నుంచే జరుగుతోంది. గతంలో సభాపతిగా ఉన్న మధుసూధనాచారి కూడా మరోమారు బరిలోకి దిగి ఓడిపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ సెంటిమెంట్ అలాగే కొనసాగుతోంది. దీంతో ఇప్పుడు బాల్కొండ నుంచి మరోమారు బరిలో దిగుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి గెలుపు ద్వారా ఆనవాయితీని బ్రేక్ చేస్తారా అన్న చర్చ సాగుతోంది. పోచారంనకు స్థానికంగా మంచి పేరుంది. ఆయన అభివృద్ధి వల్ల నియోజకవర్గం ఎంతగానో ప్రగతి సాధించింది. ప్రజలు కూడా వెన్నంటి ఉన్నారు. అయినా సెంటిమెంట్ వెన్నంటుతోంది. గత 25 సంవత్సరాలుగా స్పీకర్లుగా పని చేసిన వారు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవుతున్నారు. అసెంబ్లీలో స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తే ఓటమి పాలవుతారన్న సెంటిమెంట్ తెలంగాణలో బలంగా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటయ్యాక సేమ్ సీన్ రిపీట్ అవుతోంది. దీంతో స్పీకర్ పదవిని చేపట్టాలంటే వెనుకంజ వేస్తున్నారు. నాటి స్పీకర్ కావలి ప్రతిభా భారతి నుంచి మొన్నటి కోడెల శివప్రసాదరావు, మధుసూదనాచారి దాకా అందరూ ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధుసూదనాచారికి బీఆర్ఎస్ పార్టీ కనీసం టికెట్ కూడా ఇవ్వలేదు. అయితే స్పీకర్ల సెంటిమెంట్‌ను పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధిగమిస్తారని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి మంత్రం పనిచేస్తుందా లేక సెంటిమెంటే పునరావృతం అవుతుందా అన్నది ఈ ఎన్నికల్లో తేలిపోనుంది. పోచారం విజయం సాధిస్తే ఆనవాయితీని బ్రేక్ చేసిన తొలి ఇస్పీకర్‌గా చరిత్ర తిరగరాస్తారు.



# కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

**రౌడీలు, గుండాలు మనకవసరమా..**

**ఊసరవెల్లిలా రంగులు మార్చేవారితో జాగ్రత్త**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో ఖిలా వరంగల్ పడమర కోట అమరవీరుల స్తూపం వద్ద కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గులాబీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మెట్టు దర్వాజ వద్ద ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. పూలు చల్లుతూ, డబ్బు చప్పుళ్లతో ర్యాలీగా ఖిలా వరంగల్ అమరవీరుల స్తూపం వద్దకు చేరుకున్నారు. అనంతరం అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరుల స్తూపం వద్ద నివాళు లర్పించారు. బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. రౌడీలు, గుండాలు మనకవసరమా అంటూ ప్రశ్నించారు. ఐఎన్టియూసీ జిల్లా కార్యదర్శి యాకయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు యాకూబ్, కాంటెస్టడ్ కార్పొరేటర్ స్రవంతితో పాటు వివిధ పార్టీల నుంచి సుమారు 150 మంది ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. అదే విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 23వ డివిజన్ కొత్తవాడకు చెందిన యూత్ నాయకులు పున్ని నేడు ఏఎస్ఎం కళాశాల వద్దనున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మండలంలోని హాజరియా తండా, వీఎస్ లక్ష్మీ పురం, జంగిలిగొండ, కెవుల తండా, గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటు అభ్యర్థిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని, భారీ మెజారిటీనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బానోత్ శంకర్ నాయక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో చూసి ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయిందని అన్నారు. అందరి సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని, కాంగ్రెస్ బీజేపీ పార్టీలను నమ్మి ప్రజలు ఆగం కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల ప్రజాప్రతినిధులు, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, చైర్మన్, వైస్ చైర్మన్ లు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, మడికొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తరాలపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మడికొండ సీఐ వేణు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వేణు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల, నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బంది ఎదురైనా 100కు ఫోన్ చేయాలన్నారు. ప్రస్తుతం సమాజంలో అనూహ్య రీతిలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, సోషల్ మీడియాలో వస్తున్న ప్రతి సమాచారాన్ని నమ్మొద్దన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికి మించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మడికొండ ఎస్సైలు రాజబాబు, దివ్య, హెడ్ కానిస్టేబుల్ జయరాజు, కానిస్టేబుల్ గోవర్ధన్, ప్రధానోపాధ్యాయురాలు అరుణ, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అరూరికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీ, ఐలమ్మ నగర్ కాలనీల ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కు బ్రహ్మరథం పట్టారు. డప్పు చప్పుళ్లు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. కారల్ మార్క్స్ కాలనీ, ఐలమ్మ నగర్ ప్రజలు ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో ముకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అరూరికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్బంగా పార్టీలో వారికీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా

### రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు



**వరంగల్ వాయిస్, బాలసముద్రం:** బీఆర్ఎస్ పార్టీలో 2001 నుంచి ఇప్పటివరకు పనిచేసిన ఉద్యమకారులు హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మీడియా సమావేశాన్ని ఉద్దేశించి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల ప్రచార నిర్వహణ కమిటీ ఇంచార్జి మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు అండగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఉన్నారని, ఉద్యమ నాయకున్ని భారీ మెజారిటీతో గెలిపించాలని విద్యార్థులు, ఉద్యమకారులు అన్ని కులాల, అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, కార్మికులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మంచి మనసున్న వ్యక్తి వినయ్ భాస్కర్ అని, అలాంటి మంచి నాయకున్ని మనం గెలిపించుకుంటే మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి అని, పిలిస్తే పలుకుతూ ఎవరికి ఏ సమస్య వచ్చినా తన సమస్యగా భావించి అనేక సమస్యలను తీర్చిన గొప్ప నాయకుడన్నారు. బీసీ బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వినయ్ భాస్కర్ అని తెలిపారు. ఈ పది సంవత్సరాలలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని, అభివృద్ధిపై అవాకులు, చెవాకులు మాట్లాడే కాంగ్రెస్, బీజేపీ నాయకులు చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. రూ.5 వేల కోట్లతో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, భద్రకాళి బండ్, కాళోజీ కళాక్షేత్రం, అనేక జంక్షన్ల అభివృద్ధి, అనేక నాలాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ హయాంలో అంత అభివృద్ధి జరగలేదని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అభివృద్ధి కండ్లకు కట్టినట్టుగా కనిపిస్తుందని పేర్కొన్నారు. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఉడుతల సారంగపాణి, నార్లగిరి రమేష్, నయీమొద్దీన్, కాజా సిరాజుద్దీన్, సల్వాజీ రవీందర్ రావు, శోభన్ బాబు, జన్ను జాకార్య, రమేష్, దయానంద్, వేల్పుల జాన్ వెస్లీ, సిరిమల్ల సదానందం, దశరథం, లలిత, మహేందర్, శ్రీనివాస్, అఫ్జల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి రాకతో పరకాల రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియంతృత్వ పోకడలతో విసిగిపోయిన జనం కారు దిగిపోతున్నారు. ఇన్నేళ్లు ప్రత్యామ్నాయం కనిపించక దిక్కుతోచని పరిస్థితిలో కొనసాగిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల్లో రేవూరి రాకతో ఆశలు చిగురించాయి. మచ్చ లేని వ్యక్తిత్వం ఉన్న రేవూరితో కలిసి పని చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్య నాయకులు రేవూరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. నీతి గల నేత రేవూరి ప్రకాశ్ రెడ్డికి అండగా నిలబడేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా లక్ష్మీపురం ఎంపీటీసీ పల్లెబోయిన సునీత, మాజీ ఎంపీటీసీ బండి నారాయణ, పల్లెబోయిన శ్రీను, సర్పంచ్ ఆముదాలపల్లి క్రాంతి గౌడ్, పోచారం మాజీ ఎంపీటీసీ కోరె శ్రీను, ఎస్సారెస్పీ చైర్మన్ పల్లె బోయిన రవి, వెంకటాపూర్ సర్పంచ్ సిలువేరు ఈశ్వరమ్మ–చిన్నయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ పార్లమెంటు పరిశీలకులు రవీందర్రావు ఉత్తమ దల్వి కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నేత ప్రకాశ్ రాథోడ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఏఐసీసీ పరిశీలకులు శోభారాణి, శ్రవణ్ పార్టీలో చేరిన వారికి స్వాగతం పలికారు. కలిసికట్టుగా పనిచేసి రేవూరి ప్రకాశ్ రెడ్డిని బంఫర్ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## రెండోసారి ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సయ్యద్ వలీ ఉల్లాఖాద్రీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** హైదరాబాద్ లో జరిగిన ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర రెండో రాష్ట్ర మహాసభల్లో డా.సయ్యద్ వలీ ఉల్లాఖాద్రిని రెండోసారి ఏకగ్రీవంగా రాష్ట్ర ఏఐవైఎఫ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. డా.వలీ ఉల్లాఖాద్రి తెలంగాణ మలిదశ ఉద్యమంలో కాకతీయ యూనివర్శిటీ కేంద్రంగా ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమంలో వరంగల్ నుంచి కీలక పాత్ర పోషించారు. గత 15సంవత్సరాల నుంచి ఏఐవైఎఫ్ అనేక హోదాలలో పనిచేసి నగర కార్యదర్శి నుంచి ఉమ్మడి రాష్ట్రంలో అధ్యక్షుడిగా, ఆల్ ఇండియా అధ్యక్షుడిగా ఐదు సంవత్సరాలు కొనసాగి విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఢిల్లీ వేదికగా చేసిన రాజకీయాలలో కన్నయ్య కుమార్, జిగ్నేష్ మేవాని, షీలా రషీద్, ఉనర్ ఖాలిద్ లాంటి విద్యార్థి నాయకులతో కలిసి పనిచేసిన అనుభవం ఉంది. కేంద్ర ప్రభుత్వం అవ లంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు, మతో న్మాద కుట్రలకు ఎదురొడ్డి పోరాడి, దేశవ్యాప్తంగా లాల్ నీ నినాదంతో ఉద్యమాన్ని ఉధృతం చేశారు. వలీ ఉల్లాఖాద్రి కాకతీయ విశ్వవిద్యాలయంలో కామర్స్ విభాగం నుంచి పీహెచ్డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను తెలంగాణ రాష్ట్ర ఏఐవైఎఫ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తన టాలను గుర్తించి మరోసారి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాలి

### వర్ధన్నపేట అభ్యర్థి కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వివరించాలని వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం వర్ధన్నపేట నియోజకవర్గలోని హసన్ పర్తిలో కాంగ్రెస్ నాయకులు ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగరాజు వారి సమస్యలను తెలుసుకుంటూ వారితో ముఖాముఖి మాట్లాడుతూ రాబోయేది ఇందిరమ్మ రాజ్యమని, అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రానున్న 30రోజులు ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. హసన్ పర్తి మండల నాయకులు ప్రతీ ఓటరు దగ్గరకి వెళ్లి ఏదైతే ఇటీవల విజయభేరి సభలో సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు 7వ గ్యారంటీ పథకం పెళ్లి చేసుకునే మహిళకు ఒక లక్ష రూపాయలు సహాయంతో పాటు తులం బంగారం పథకాలను ప్రతి ఓటర్ కు వివరించాలని తెలిపారు. ఈ నెల 30న జరగనున్న సాధారణ ఎన్నికలలో లక్ష ఓట్ల మెజారిటీయే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని కోరారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ నాయకులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ నన్నెంశెట్టి స్వామి, మాజీ జడ్పీటీసీ వెంకన్న, కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో వేల్పుల సాంబయ్య యాదవ్, మేకల బాబు, జన్ను భద్రయ్య, పావుశెట్టి రాము, ఉప్పల కనకయ్య, తాళ్ల సారంగం, ఇతర నాయకులను నాగరాజు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని పైసా చల్లా ధర్మారెడ్డి

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి

**వరంగల్ వాయిస్, పరకాల :** ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చెల్లని పైసా అని, బచ్చాగాడని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక స్వర్ణ గార్డెన్ లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక మండల పట్టణ అధ్యక్షుడె శ్రీనివాస్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరగగా ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పరకాలలో గత 10 సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులు, దళితులకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదర వ్యక్తం చేశారు. దళిత బంధు రాక అరిగోస పడ్డ బిడ్డల గోస బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగులుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి నిదానంగా ముందుకు తీసుకెళ్తామని, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పోరాడి 30రోజుల్లో అధికారాన్ని చేపట్టేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఐదేళ్లలో నా అభివృద్ధి ఏమిటో చూపిస్తానని భరోసా కల్పించారు. కమీషన్ల రాజా ధర్మా రెడ్డికి తగిన బుద్ధి చెప్పే సమయం దగ్గరపడిందని ఎద్దేవా చేశారు. చల్లా ఒక చెల్లని పైసా అని విమర్శించారు.



పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో నాశనం చేసిన ఘనుడు, మోసగాడు చల్లా ధర్మారెడ్డి అని మండిపడ్డారు. ఇకనైనా అభివృద్ధి చేసే నాయకుడికి ప్రజలు స్వచ్ఛందంగా పట్టం కట్టి అభివృద్ధి నినాదంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పార్లమెంటరీ ఇంచార్జి రవీందర్ గాల్వే, శాసనసభ పరిశీలకుడు డాక్టర్ శరత్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తుమ్మేటి సాంబయ్య, పరకాల, నడికూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టుకూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా హంస విజయరామరాజు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** నర్సంపేట బీఆర్ఎస్ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రానికి చెందిన హంస విజయరామరాజును చెన్నారావు పేట మండల ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర రైతు కన్వీనర్ చెన్నారావుపేట మండల ఎన్నికల ఇంచార్జి రాయిడి రవీందర్ రెడ్డి నియమించారు. తన ఎన్నికకు సహకరించిన బీఆర్ఎస్ మండల నాయకులకు హంస విజయ రామరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. చెన్నారావుపేట మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పీటీసీ పత్తి నాయక్, చెన్నారావుపేట మండలం సీనియర్ నాయకులు బల్నే వెంకన్న, మండల రైతు బంధు సమితి బుర్రి తిరుపతి, మాజీ ఎంపీపీ జక్కా అశోక్, మండల యూత్ కన్వీనర్ కంది కృష్ణ చైతన్య రెడ్డి, మండల కన్వీనర్ కేతిడి వీర రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా రైతుబంధు సమితి డైరెక్టర్ తోటి శ్రీను, చెన్నారావుపేట సర్పంచ్ కుండే మల్లయ్య, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ రఫీ, గ్రామ ఎలక్షన్ కన్వీనర్ కుసుమ నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, మార్కెట్ డైరెక్టర్ మాదాసి కుమార్ స్వామి, సీనియర్ నాయకులు జున్నుతుల మహేందర్ రెడ్డి, జున్నుతుల శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు రాసమల్ల సతీష్, ముల్క సాంబయ్య, పింగిలి లక్ష్మారెడ్డి ఆయిల్ రెడ్డి, సుంకరి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా గెలుపునకు యువత పాటుపడాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం యువత ముందు ఉండి కృషి చేయాలని పరకాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఇంగిలి వీరేష్ రావు అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని 04, 16వ వార్డులలో ఏర్పాటు చేసిన యూత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పరకాల నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ జరగని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నాయకుడు చల్లా ధర్మారెడ్డి అని అన్నారు. పరకాల నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, గ్రామ పంచాయితీ భవనాలు, మహిళా భవనాలు నిర్మించిన ఘనత చల్లా ధర్మారెడ్డికే దక్కుతుందన్నారు. యువతకు చల్లా ట్రస్ట్ ద్వారా ఉచిత కోచింగ్ అందచేయడం ద్వారా వందలాది మంది పోలీసులుగా ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. అలాగే గీసుగొండ, సంగెం మండలాల పరిధిలో నిర్మిస్తున్న కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో స్థానికులకే 12వేల ఉద్యోగాలు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఈసారి లక్ష మెజారిటీతో విజయాన్ని కానుకగా ఇచ్చి మంత్రిని చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. పరకాల బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రాణా, యూత్ నాయకులు మేకల అశోక్, రత్న రామకృష్ణ, బొజ్జం రాకేష్, బొజ్జం అరుణ్, వీర్ల అజయ్, ఆకర్ష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## 'చేతి'లో చేరికల జోరు..!



**వరంగల్ వాయిస్, రేగొండ :** కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలస వెల్లువ కనిపిస్తోంది. తాజాగా రేగొండ మండలంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి పలువురు చేరారు. భూపాలపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం తాము సైతం అంటూ అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ఉమ్మడి రేగొండ గోరి కొత్తపల్లి మండలాలలో చేరికల జోరు అందుకుంటున్నాయి. బుధవారం రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బండారి కవిత – దేవేందర్, ఉప సర్పంచ్ మద్ది భాగ్యలక్ష్మి–శంకర్ లు అధికార పార్టీని వదిలి వారి అనుచరులు హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలను తాను ఎప్పటికీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ, భూపాలపల్లిలో గండ్ర సత్తన్న అత్యధిక మెజారిటీతో గెలువబోతున్నాడని, వారి గెలుపులో మేము సైతం భాగస్వాములమై వారు గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని అన్నారు. 9ఏండ్లుగా కేసీఆర్ ప్రభుత్వం మోసపూరిత పాలన చేసిందన్నారు. దళితున్నే ముఖ్యమంత్రి చేస్తామని మోసం చేయడం ప్రారంభించందన్నారు. ప్రాజెక్టులు, పథకాలలో అంతా అవినీతి చేసిందని ఆరోపించారు. అవినీతి బీఆర్ఎస్ వైపు ఉంటే కాంగ్రెస్ సంక్షేమం వైపు నిలుస్తోందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేసి గెలిపిస్తే ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ పథకాలతో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలని కోరారు..అలాగే త్వరలోనే రూపిరెడ్డిపల్లి గ్రామం నుండి పెద్ద సంఖ్యలో చేరికలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, మాజీ సర్పంచ్ ముడతనపల్లి శంకరయ్య, మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గండి తిరుపతి గౌడ్, మండల రైతు విభాగం నాయకులు నాగపురి మొగిలి గౌడ్, యువజన నాయకులు బోయిని వినోద్ కుమార్, కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

## బాధితులకు ఎమ్మెల్యే అరూరి పరామర్శ



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మండలంలోని కట్రయాల గ్రామానికి చెందిన ఆత్మ డైరక్టర్ ముత్యాల సాంబయ్య, ఐనవోలు మండల దిశ రిపోర్టర్ గడ్డల సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి అరేపల్లిలోని ఎన్ఎస్ఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## బీసీ రాజ్యాధికారమే బీజేపీ లక్ష్యం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** బీఆర్ఎస్ బీసీ నాయకుడు ఎంపీటీసీ భయ్యా రమ రాజు బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారిని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మొలుగూరి భిక్షపతి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించగా కామారం గ్రామ యువకులకు డాక్టర్ కాళీ ప్రసాద్ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భిక్షపతి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని సూర్యాపేట సభలో అమిత్ షా హామీ ఇచ్చిన సందర్భంగా బడుగు బలహీన వర్గాల యువకులు, మేధావులు రాజ్యాధికారమే లక్ష్యంగా వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలోని బీసీలు, ముఖ్యంగా పరకాల నియోజకవర్గంలోని అన్ని వర్గాల బీసీలు, ఎస్సీ, ఎస్టీలు భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేను గెలిపించుకొని బీఆర్ఎస్ కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. పార్టీలో చేరిన వారు భయ్యా శ్రీనివాస్, భయ్యా సదానందం, కుక్కల కుమారస్వామి, గండి సతీష్, ఇప్ప ప్రదీప్, కుక్కల తిరుపతి, గ్రామంలోని యువకులు 50మంది బీజేపీలో చేరారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, మండల నాయకులు భయ్యా రాజు, మండల కార్యదర్శి భయ్యా పైడి, భయ్యా అఖిల్, భయ్యా సాంబయ్య, భయ్యా ఐలయ్య, కుక్కల రమేష్, టప్పరాజు, గండి సాయి ప్రీతం, కుక్కల మహేష్, భయ్యా కుమార్, ఎండీ మొహిద్దీన్, ఎండి ఖాజా, గుండెబోయిన సంజయ్ పాల్గొన్నారు.

## భారీ మెజారిటీయే లక్ష్యం



**వరంగల్ వాయిస్, పరకాల :** ఈ ఎన్నికల్లో పరకాలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని, భారీ మెజారిటీనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు సమితి మండల, గ్రామ కన్వీనర్లతో హనుమకొండలోని వారి నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతుభందు కన్వీనర్లు, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, మండల కో ఆప్షన్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని రాజు పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ అట్ల రాజేందర్ బీఆర్ఎస్ నాయకులు సిద్దూరి తిరుపతిరావు, గడ్డం రాజు, గజ్జల రఘు, మాదారపు రవీందర్రావు, లింగంపల్లి దేవేందర్, పొన్నం రవీందర్‌లతో పాటు సుమారు 20మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ చల్ల చక్రపాణి, మండల నాయకులు చిందం రవి, మారపల్లి బుజ్జన్న, దుబాసి కృష్ణమూర్తి, డీటీ రెడ్డి, రాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణరావు, నర్సింగరావు, పరమేశ్వర్, సుమన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల గాలి మాటలు నమ్మొద్దు

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెసోళ్ల గాలి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలోని వారి నివాసంలో నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం యువత పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. కేసీఆర్ అభినవ అంబేద్కర్ అని, వారి ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. పార్టీ లో చేరిన వారు గూడూరు నాగరాజు, మంతేపూరి బాబు, మంతేపూరి మధు, కంఠాత్మకూర్అనిల్, మేకల సునీల్, మంతేపూరి చందు, కంఠాత్మకూర్ సన్నీ, మేకల సురేష్, మేకల విజేందర్, మేకల కుమార్ , కంఠాత్మకూర్ మహేష్, కంఠాత్మకూర్ వంశీ, కంఠాత్మకూర్ వినయ్, బొమ్మకంటి నాగరాజు , చేరిపెల్లి సందీప్, గూడూరు మధుకర్, బుస్స నాగార్జున , దాసరపు శరత్ , రామంచ మురళి , రామంచ శ్రీధర్ ,కుమ్మరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మల్లక్కపేట నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు..

మండలంలోని మల్లక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీకి చెందిన 50మందికి పైగా బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బుధవారం పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి బీఅర్ఎస్ పార్టీ కండువా కప్పి సాధారంగా చల్లా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ నాయకులు అల్లం సత్యనారాయణ, హరికాల శ్యామ్ రావు, బయ్య రమేష్, బొజ్జం రాజు, దోబిల రాజు, బీజేపీ నాయకులు బాణాల అనిల్, బోజ్జం రాము, రాజేష్, శ్రీకాంత్, తాళ్ల రాంప్రసాద్, శ్రీకాంత్, రాసమల్ల రాజుకూమార్, పల్లెబోయిన సిద్ధు, బండి ఉదయ్ కరణ్, సాయి కిరణ్, రఘుపతి, బోల్లికొండ మనోహర్, చిట్టిమల్ల లక్ష్మణ్, తాళ్ల బన్నీ, బొజ్జం శ్రీరామ్, దుమాల బన్నీ, విజయ్ లతో పాటు 50మందికి పైగా చేరారు.

## ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్‌కు అధికారం



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల పరిధిలోని తాటికాయల, రాయి గూడెం, కాశిగూడెం గ్రామాలలొ రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ అధికారంలో ఉన్న నాయకులు ఇప్పటి వరకు ఏమీ పట్టించుకోలేదని, సరైన రోడ్డు సౌకర్యం లేదని, ఇండ్లు కట్టియ్య లేదని విద్యార్థులకు సరైన పాఠశాల, ప్రభుత్వ దావాఖనా కూడా లేదని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లలోనే ఇంకా ఉన్నామని, కేసిఆర్ ఒక్క ఇల్లు కూడా కట్టివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కట్టిన ప్రాజెక్టులు చెక్కుచెదరలేవని, కానీ ఐదేళ్ల కిందట కేసీఆర్ మానస పుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోవడం బీఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యపు పాలనకు నిదర్శనమన్నారు. దళిత సామాజిక వర్గం ఉన్న ఈ నియోజకవర్గంలో దళిత బంధుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేయడమే తప్ప, వారికి దళిత బంధు ఇప్పటికీ అందించలేదని విమర్శించారు. కేసీఆర్ కు రానున్న రోజులలో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** నర్సంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, అమీనాబాద్ క్లస్టర్ ఇంచార్జి కేతిడి వీరారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. జడ్పీటీసీ బానోతు పత్తినాయక్, మండల సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, సొసైటీ చైర్మన్ మురహరి రవి, ఎంపీటీసీ కడారి సునీత సాయిలు, గ్రామ రైతు బంధు కన్వీనర్ అమ్మ రాజేష్, పత్తినాయక్ తండా సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్, అమీనాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నార్లపురం ఐలయ్య, పత్తి నాయక్ తండా గ్రామ అధ్యక్షుడు ధరావత్ రాములు, సొసైటీ డైరెక్టర్ ముస్కు ఐలయ్య, మరాఠి రవి, పల్లకొండ తిరుపతి, గుండెబోయిన రమేష్, మంగళగిరి సదయ్య, మరాఠి కుమారస్వామి, దయ్యాల మల్లయ్య, ఎర్ర రామయ్య, ముగులోజు నాగేంద్ర చారి, అమ్మ రవి, బుర్రి యాదగిరి, బురు కుంట రాములు, అన్న రమేష్, శీలం శంకర్, దయ్యాల మల్లయ్య, మేడి సాంబయ్య, మురారి వంశీకృష్ణ, చీర రాములు, సిద్దన రమేష్, మురహరి శంకర్, బరిగెల మహేష్, కడారి రాకేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ పార్టీ చెప్పే దొంగ మాటలు నమ్మకండని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం ముగ్ధంపురంలో ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తుక్కుగూడలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పథకాలను వివరించారు. మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రతి నెల రూ. 2,500, 500లకే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసాగా రూ. 2లక్షల రుణమాఫీ, ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి రూ. 15,000, వ్యవసాయ కూలీలకు రూ. 12,000, వరి పంటకు రూ. 500 బోనస్, గృహ జ్యోతి క్రింద ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటిస్థలం, రూ. 5లక్షలు, ఉద్యమకారులకు 2500గజాల ఇళ్ల స్థలం, యువ వికాసం క్రింద విద్యార్థులకు రూ. 5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ రూ. 4000 నెలవారి పింఛన్, రూ. 10లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతినెల రూ. 4వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఈ పథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఉప సర్పంచ్ తిరుపతి నాయక్, బీజేపీ నాయకులు చల్లా రామచంద్ర రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపూడి రవీందర్రావు (కొండల రవి) ఆధ్వర్యంలో 78కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముగ్ధంపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు వరంగల్ టి.కుమారస్వామి, ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదెలు గౌడ్, సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, వార్డు సభ్యులు భారతి మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హత్యా రాజకీయాలు నడవవు



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మలకపల్లి సర్పంచ్ మునిగేల రాజు అధ్యక్షతన విలేకరుల సమావేశంలో జడ్పీటీసీ పిట్టల శ్రీలత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్, సర్పంచ్ శరత్ చంద్ర ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ వారి ప్రోద్బలంతో దాడి చేసిన విషయాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అంటేనే కల్లోలమని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పాలనలో ఫ్యాక్షన్ రాజకీయాలు, హత్య రాజకీయాలు, హింసా రాజకీయాలు ఏ విధంగా జడలు విప్పి కరతాళ నృత్యం చేసాయో మనకు అందరికి తెలుసన్నారు. అధికారం కోసం అడ్డ దారులు తొక్కుతున్న కాంగ్రెస్ పార్టీకి అది అందని ద్రాక్షేనని హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో బీఆర్ఎస్ దూసుకుపోతుండడం, కేసీఆర్ హ్యాట్రిక్ విజయమని సర్వేలు ముక్త కంఠంతో చెప్పడం, టికెట్ల అమ్మకాలతో పార్టీ రచ్చరచ్చగా మారడం, ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులంతా పార్టీ నుంచి వెళ్లి పోతుండటంతో రేవంత్ రెడ్డి బ్యాచ్ కు ఓటమి తప్పదని అర్థమైందని పేర్కొన్నారు. ఆ నిస్పృహలోనే నీచ రాజకీయాలకు ఒడిగడుతున్నారని మండిపడ్డారు. ఎంతో చారిత్రాత్మకమైన తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో శాంతి యుతంగా నిర్వహించిన గొప్ప చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని తెలిపారు. అనంతరం ఈ దాడి విషయంలో చర్యలు తీసుకోవాలని ధర్మసాగర్ మండల తశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకి మెమొరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు, జడ్పీ కొప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు రాజ్యం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని కోనాపురం గ్రామంలో బుధవారం ఎన్నికల ఇంచార్జి, మాజీ జడ్పీటీసీ బుర్రి తిరుపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పెద్ది సుదర్శన్ రెడ్డికి ఓటు వేయాలన్నారు. గతంలో చేసిన పెద్ది చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగల రాజ్ కుమార్, వార్డు సభ్యులు, సొసైటీ డైరెక్టర్, ఆర్ఎస్ఎస్ కన్వీనర్, గ్రామ సీనియర్ నాయకులు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలోని రత్తి రామ్ తండా గ్రామం నల్లగుట్ట తండా గ్రామపంచాయతీ నుంచి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 200మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ గెలుపు కోసం బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

### డీవైఎస్ఓ అశోక్‌కుమార్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని హనుమకొండ డీవైఎస్ఓ గగులోత్ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం జులైవాడ 50వ డివిజన్ లో హనుమకొండ కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ నమోదు క్యాంపెనింగ్ చేశారు. ఈ సందర్భంగా డీవైఎస్ఓ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటు నమోదు శాతం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేను లోకల్..

## ఆపదొచ్చినా, అవసరమొచ్చినా అందుబాటులో ఉంటా

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని 33వ డివిజన్ రాజశ్రీ గార్డెన్ లో నిర్వహించిన మేదరి(మహేంద్ర)కుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేదరి కులస్తులు ఎమ్మెల్యే నరేందర్‌కు పూర్తి మద్దతు తెలిపి రాబోవు ఎన్నికల్లో అఖండ మెజారిటీతో నరేందర్ గెలుపులో భాగస్వామ్యం అవుతామని మూకుమ్మడిగా వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ మేదరి సంఘ ఆత్మగౌరవ భవనానికి కోటి రూపాయల విలువైన 300 వందల గజాలు స్థలం కేటాయించి, రూ.9లక్షలు నిధులు అందించడం జరిగిందని తెలిపారు. నేడు మాట ఇస్తున్న మేదరి ఆత్మగౌరవ భవనం నిర్మించి ఇస్తా, మేదరి కులస్తులకు మొన్న బీసీ బంధు అందించడం జరిగిందన్నారు. అర్హులైన వారికి డబల్ బెడ్రూమ్, గృహలక్ష్మీ, బీసీ బంధు అందిస్తామన్నారు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి పోటీ చేసే వ్యక్తి వరంగల్ తూర్పులో పోటీ చేసి తప్పు చేశామంటూ పరకాలలో మాట్లాడుతున్నారు పరకాల అవ్వగారిల్లు, మన తూర్పు అత్తగారిల్లు అంట, అలాంటి వాళ్ళు మునుముందు రకరకాల బ్యాండేజ్‌లు, కట్లు కట్టుకొని ఊసరవెల్లిలా రంగులు మారుస్తారని ఎద్దేవా చేశారు. ఇక్కడ పుట్టి, ఇక్కడే పెరిగిన బిడ్డను నేను, చనిపోయే వరకు ఇక్కడే ఉంటా కానీ ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ నుంచి పోటీ చేసే వాళ్ళు ఒకరు వర్ధన్నపేట, మరొకరు వంచనగిరి అని విమర్శించారు. మంచికైనా చెడుకైనా మనోడే కావాలి ఆపతి వస్తే నా ఇల్లు ప్రజలకు అత్యంత అందుబాటులో ఉంటుందన్నారు. ఎన్నికల వేళ వచ్చే కొందరు నాయకులను ఇన్నేళ్లు ఎక్కడ పోయారని ప్రజలు సూటిగా ప్రశ్నించాలన్నారు. అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రజలు కీలకంగా వ్యవహరించాలని కోరారు. అన్ని వర్గాలను గొప్పగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోమారు దీవించి హ్యాట్రిక్ సాధించే విధంగా కృషి చేయాలన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం గులాబీ జెండా ఎగరేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కానుకగా అందిద్దామని పిలుపునిచ్చారు. కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించండని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తో పాటు మేదరి సంఘ రాష్ట్ర నాయకులు, వరంగల్ తూర్పు మేదరి సంఘ పెద్దలు, మహిళలు, సంఘ సభ్యులు హాజరయ్యారు.

## ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి మండలం ముత్తారం గ్రామం గుట్ట కింది తండాకు చెందిన బంజారా నాయకులు 10మంది, లక్ష్మినారాయణ పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సమ్మన్న, సోమయ్య, యాదగిరి తదితరులు, తొర్రూరు మండలం, కంఠాయపాలెం గ్రామానికి చెందిన 10మంది కాంగ్రెస్ నాయకులు, తొర్రూర్ మున్సిపాలిటీ ఐదో వార్డు దుబ్బ తండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు భూక్యా మోహన్, సీతారాం ఆధ్వర్యంలో 10మంది, 6వ వార్డుకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా దినేష్ ఆధ్వర్యంలో 10మంది, మహిళ లీడర్లు భూక్యా బన్నీ ఆధ్వర్యంలో 10మంది బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం పని చేయాలని కోరారు. ఎన్నికల తర్వాత వారి వారి గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

## ఓటరు హక్కు వినియోగంపై అవగాహన




**వరంగల్ వాయిస్, వరంగల్ :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు జిల్లాలో ఎథికల్ ఓటింగ్, ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలిపేందుకు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్వీప్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహ మూర్తి అధ్వర్యంలో వర్ధన్నపేట నియోజక వర్గం హసన్ పర్తి బస్టాండ్ చౌరస్తాలో బుధవారం వరంగల్ మహానగర పాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఓటు ఆవశ్యకతపై కొత్త ఓటర్ గా నమోదుపై మహిళా సంఘాల సభ్యులకు, ఓబీ సభ్యులు, ఆర్పీలకు, స్థానికులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి చైతన్యం కల్పించారు. అలాగే ఓటర్ పోలింగ్ స్టేషన్ ఏవిధంగా తెలుసుకోవాలో తెలియజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ఓటర్ లో చైతన్యం పెరిగి ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేష్ కుమార్, టీఎంసీ రమేష్, సీఓ రమేశ్, ఆర్పీలు, ఓబీ మెంబెర్స్, సంఘాల సభ్యులు హాజరయ్యారు.

# తూర్పులో కాషాయ జెండా ఎగురవేస్తాం

## బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శివనగర్ స్టేషన్ రోడ్డు ప్రాంతానికి చెందిన సుమారు 200మంది యువకులు, మహిళలు ఇనుముల అజయ్, కూచన పూర్ణచందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత, మహిళలు బీజేపీలో చేరుతున్నారన్నారు. స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని ఏ విధంగాను అభివృద్ధి చేయలేక పోయారని, ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ధ్వజమెత్తారు. నిరుద్యోగ సమస్య, జీవనోపాధి లేక పోవటం, నియోజక వర్గంలోని ఎన్నో సమస్యలకు గత ప్రభుత్వాలు పరిష్కారం చూపకపోవడం కూడా ఒక కారణమన్నారు. ఇన్ని సమస్యలతో ప్రజలు విసుగెత్తి పోయారని, తూర్పు నియోజక అభివృద్ధి బీజేపీ వల్లనే అవుతుందనే ఆశాభావంతో ఇంత పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. తూర్పులో బీజేపీ జెండా ఎగురవేయటం ఖాయమన్నారు. గెలిచిన వెంటనే నగర సమస్యలపై దృష్టి పెట్టి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, మహిళల కోసం చిన్న చిన్న పరిశ్రమలను తీసుకువచ్చి వారికి కూడా జీవనోపాధి కల్పించటానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ అధ్యక్షుడు ఇనుముల అజయ్, కార్యదర్శి వసంత, చింతల నవీన్ కుమార్, ఎండీ యూసస్, పిట్టల వెంకటన్న, వైట్ల గణేష్, ఎస్ డీ యాకుబ్, భూపతి కృష్ణ, చందా రాజు, నందు, జన్ను గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** బీఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం చెన్నారావుపేట, ఎల్లాయగూడెం, బోజేర్వు, తిమ్మరాయిని పహాడ్ తదితర గ్రామాలలో నర్సంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చెన్నారావుపేట గ్రామంలో భవన నిర్మాణ సంఘం, మున్నూరు కాపు సంఘం, డాక్టర్ యూనియన్ సంఘం నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, కొండవీటి ప్రదీప్ కుమార్, బోడ బద్దునాయక్, మంద జనార్ధన్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, జున్ను తుల మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, రెడ్డిమాసి కిషోర్, పిండి భిక్షపతి, కుసుమ నరేందర్, బండి ఉపేందర్, రాసమల్ల సతీష్, గట్ల రాంబాబు, జున్నుతుల శ్రీధర్ రెడ్డి, గొడిశాల సురేందర్, కంకల రాజు, ఇలసరపు సతీష్, నరిశెట్టి రాజు, గడ్డల భిక్షపతి, సుంకరి సన్నీ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రభంజనం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** 67వ స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఓవరల్ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకుంది. సిద్దిపేట జిల్లాలో వివిధ కేటగిరిలో జరిగిన యోగా పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా యోగా క్రీడాకారులు విజయం సాధించారు. అండర్ 17విభాగంలో బాలురు, బాలికలు గ్రూప్ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నారు, అదేవిదంగా సింగిల్ విభాగాలు అండర్17, బాలికల విభాగంలో వైష్ణవి, బాలుర విభాగంలో హరికృష్ణ, రిథమిక్ విభాగంలో అభినవ్ నేతాజీ గోల్డ్ మెడల్ సాధించారు. యోగా పోటీలలో గెలుపొందిన విజేతలకు సిద్దిపేట జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో రాష్ట్ర స్థాయి యోగా పోటీలు నిర్వహించడం చాలా ఆనందకరమని, ఇలాంటి యోగా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా యోగా సెక్రటరీ దస్రు నాయక్, వరంగల్, హనుమకొండ జిల్లాల యోగా అసోసియేషన్ బాధ్యులు బాల్నే శ్రీధర్, బొలిశెట్టి కమలాకర్, కుండే కిరణ్, కోశాధికారి పాకాల రవీందర్, ఎండీ పాషా, తీగల శ్రీనివాస్, కె.రజిత, కిషన్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రచారంలో జోరు పెంచిన రావు పద్మ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్ పరిధిలోని పోస్టల్ కాలనీ, జులైవాడలో ఉదయం, 63వ డివిజన్ పరిధిలోని విష్ణుపురి, విద్యానగర్, మహంకాళి ఆలయం వీధి, వడ్డెర బస్తి, ఏఆర్ఆర్ నగర్ ప్రాంతాలలో సాయంత్రం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తుకే ఓటే వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్లామర్‌తో ఆకట్టుకుంటున్న కాజోల్



సినిమా పరిశ్రమలో చాల కొద్దిమంది నటీమణులు మాత్రమే ఎక్కువకాలం కొనసాగ గలుగుతున్నారు. అందులో కాజోల్ దేవగన్  ఒకరు. సుమారు 31 సంవత్సరాల పాటు చిత్రసీమలో కొనసాగడం అంటే మామూలు మాటలు కాదు. అటువంటి కాజోల్ 1992లో తన మొదటి సినిమా 'బేఖుది' తో మొదలు పెట్టి ఈరోజు వరకు సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటిస్తూ, కాజోల్ తన అందచందాలతో ఇంకా యువనటీమణులకి తానేమీ తీసిపోని అన్నట్టుగా వున్నారు. ఈ సంవత్సరం 'లస్ట్ స్టోరీస్2'  అనే సినిమాలో నటించిన కాజోల్, తరువాత 'ది ట్రయల్' అనే వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఈ వెబ్ సిరీస్ లో కాజోల్ నటనని అందరూ ప్రశంసించడమే కాకుండా, ఆమె ఇందులో చాలా బోల్డ్ పాత్ర చేసిందని కూడా అన్నారు. అలాగే ఈమధ్య దసరా ఉత్సవాల్లో కాజోల్ చాలా చురుకుగా పాల్గొనడమే కాకుండా సప్తమి, అష్టమి, నవమి ఈ మూడు రోజులు తన కుటుంబ సభ్యులు అందరితో సంబరాలు చెయ్యడమే కాకుండా, వచ్చిన చాలామంది అతిధులకు భోజనాలు కూడా ఏర్పాటు చేసింది కాజోల్. ఎంతో భక్తి శ్రద్ధలతో తన కుటుంబం, తన తల్లి, నటి అయిన తనూజ, అలాగే అజయ్ దేవగన్  తరపున బంధువులు, అందరితో చాలా సందడిగా దసరా ఉత్సవాలు జరుపుకున్న కాజోల్ ఆ ఫోటోలను అన్నీ తన సాంఘీక మాధ్యమంలో పోస్ట్ చేసింది.   49 ఏళ్ల కాజోల్ ఈరోజుకి ఎంతో గ్లామర్ గా ఉంటూ, తన అందచందాలతో, నటనతో అందరినీ మెప్పిస్తూ, సినిమాలు, వెబ్ సిరీస్ లు చేసుకుంటూ వెళుతోంది.

# నెగటివ్ రోల్‌లో జాన్వీకపూర్



జాన్వీకపూర్ కెరీర్‌లో ఎక్కువగా సక్సెస్‌లు లేకపోయినా? కథాంశాల ఎంపికలో ఆమె అభిరుచి బాగుంటుందని చెబుతారు. ఐదేళ్ల కెరీర్‌లో వినూత్న చిత్రాల్లో భాగమైందీ భామ. 'దేవర' చిత్రంతో ఆమె తెలుగులో అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నది. కొన్ని మాసాల క్రితం విడుదల చేసిన జాన్వీకపూర్ ఫస్ట్‌లుక్ పోస్టర్ అందరిలో ఆసక్తిని పెంచింది. తాజా సమాచారం ప్రకారం కథాగమనంలో జాన్వీకపూర్ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని, రెండు భిన్న పార్శ్వాలు కలిగిన క్యారెక్టర్‌లో ఆమె కనిపిస్తుందని చెబుతున్నారు. సినిమా ద్వితీయార్థంలో జాన్వీకపూర్ పాత్ర నెగెటివ్ షేడ్స్‌తో సాగుతుందని, ఆమె అలా ఎందుకు మారాల్సి వచ్చిందనే అంశం కథలో కీలకంగా ఉంటుందని అంటున్నారు. తన క్యారెక్టర్‌లోని సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ నచ్చడం వల్లే జాన్వీకపూర్ ఈ సినిమాకు అంగీకరించిందని, దక్షిణాదిలో తన కెరీర్‌కు శుభారంభాన్నిచ్చే చిత్రమవుతుందనే ధీమాతో ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఇటీవలే గోవాలో కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. త్వరలో కర్ణాటకలో కొత్త షెడ్యూల్‌కు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది.


# అలాంటి అబ్బాయి కావాలి



నిత్యామీనన్ పెళ్లి.. ఈ అంశం గురించి రెండుమూడేళ్లుగా ఎవరికి తోచినట్టు వాళ్లు రాసుకుంటూనేవున్నారు. కానీ నిత్యా మాత్రం మౌనంగానే ఉండిపోయిందిగానీ పెద్దగా సమాధానాలు చెప్పిన సందర్భాలు తక్కువే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాత్రం పెళ్లిపై తనకున్న అభిప్రాయం గురించి వివరంగా చెప్పింది నిత్య. ' నేను సంస్కృతిని గౌరవిస్తా. సంప్రదాయబద్ధంగా పెరిగిన అమ్మాయిని. నా గురించి ఏమీ తెలీకుండానే పనిగట్టుకొని నాపై కొందరు దారుణమైన రాతలు రాశారు. అప్పుడు నిజంగా బాధపడ్డా. చివరికి నా పెళ్లి విషయంలోనూ చాలా రూమర్లు వచ్చాయి. కొందరైతే పెళ్లి జరిగిపోయిందని కూడా రాసేశారు. ప్రోగ్రామ్స్ కూడా టెలికాస్ట్ చేశారు. వాటిని చూసి ఎంజాయ్ చేశాను తప్ప సీరియస్‌గా తీసుకోలేదు. తీసుకోను కూడా. నిజానికి పెళ్లి అనే అంశంపై నాకు ఖచ్చితమైన అభిప్రాయం ఉంది. స్థిరమైన ఆలోచనలూ ఉన్నాయి. పెళ్లి అనేది స్త్రీపురుషులిద్దరికీ ఆర్థికపరమైన భరోసా ఇవ్వాలనేది కొందరి అభిప్రాయం. నా వరకూ అది అక్కర్లేదు. సామాజిక భద్రత కావాలి. అలాంటి భరోసా ఇచ్చే అబ్బాయి దొరికితే తప్పకుండా చేసుకుంటా' అంటూ మనసును ఆవిష్కరించింది నిత్యామీనన్.

# బాలీవుడ్‌లో బేబి సినిమా రీమేక్

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం బేబీ. 'కలర్ ఫొటో' వంటి సినిమాకి కథ అందించిన సాయి రాజేష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ముక్కోణపు ప్రేమకథా నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద మంచి విజయం సాధించింది. ముఖ్యంగా యువతకు బాగా కనెక్ట్ అయ్యింది. ఇప్పుడీ సినిమా రీమేక్ గా హిందీలోకి వెళుతుంది. స్వయంగా సాయి రాజేష్ హిందీ వెర్షన్‌కి దర్శకత్వం వహించనున్నారు. ఈ రీమేక్‌లో బాబీ డియోల్ కుమారుడు ఆర్యమాన్‌ను పరిచయం అవుతున్నాడు. హీరోయిన్ గా కూడా కొత్త అమ్మాయినే అనుకుంటున్నారు. ప్రముఖ బాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్‌తో కలసి సాయి రాజేష్ ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. త్వరలోనే రిమేక్ కి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది.



# ఎల్లో శారీలో క్యూట్‌క్యూట్‌గా కత్రీనా కైఫ్



కత్తిలాంటి చీర కట్టింది కత్రీనా కైఫ్.. పసుపు రంగు చీరలో ఆమె జిల్మంటోంది. వెస్ట్రన్ వియర్ లో కేక పుట్టించే ఆ బాలీవుడ్ బ్యూటీ ఇప్పుడు ట్రెడిషనల్ సారీలో క్యూటీ లుక్ ఇచ్చింది. క్లోతింగ్ బ్రాండ్ ర్యా మ్యాంగో కోసం కత్రినా ఈ లుక్‌లో దర్శమనమిచ్చింది. ఎల్లో కలర్ సారీకి.. మెరిసే గోల్డన్ బోర్డర్ ఉంది. పసుపు రంగు చీర కోసం కైఫ్ తన బ్లౌజ్‌ను కూడా సేమ్ కలర్‌నే వేసుకుంది. హాఫ్ స్లీవ్ బ్లౌజ్‌కు తగిట్లే.. ఆమె తన హెయిర్‌స్టయిల్‌ను చార్మింగ్‌గా ప్రజెంట్ చేసింది. ఇక ఆమె జ్యులరీ కూడా స్పెషల్‌గా ఉంది. చెవిరింగులు, గాజులు కొత్త షేప్‌లో ఆకట్టుకుంటున్నాయి. మేకప్ కూడా మెస్మరైజింగ్‌గా ఉంది. పింక్ లిప్స్, బ్లాక్ ఐలైనర్, కనుబొమ్మలు, చిన్న ఎర్రని బొట్టుతో స్టన్నింగ్ లుక్ ఇస్తోంది కత్రినా. ఇన్‌స్టాలో పోస్టు చేసిన ఆ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి.



# అసమ్మతి సెగలు

**బీజేపీకి రాకేష్ రెడ్డి రాజీనామా**

**కాంగ్రెస్ అధిష్టానంపై రాఘవరెడ్డి తిరుగుబాటు బాహుట**

**పశ్చిమ బరిలో ఉంటామంటూ ప్రకటన**

**తూర్పు బరిలో బీఆర్ ఎస్ రెబల్ అభ్యర్థిగా శ్రీహరి**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికల సమీపిస్తున్న వేళ అన్ని రాజకీయ పార్టీల్లో అసమ్మతి రాగం వినిపిస్తుంది. పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసినా తగిన గుర్తింపు లేకపోవడంతో ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు రాకేష్ రెడ్డి ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయగా, జంగా రాఘవరెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానంపై తిరుగుబాటు బాహుట ఎగురవేశారు. అయితే వీరిరువురూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంనుంచి బరిలో నిలుస్తున్నట్లు ప్రకటించారు. అదే విధంగా గత కొంత కాలంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యేపై తిరుగుబాటు ఎగరేసిన బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు రాజనాల శ్రీహరి రెబల్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నట్లు ప్రకటించారు. ఈనెల 3న తన అనుచరులతో కలిసి నామినేషన్ వేయనున్నట్లు ప్రకటించారు.

## బీజేపీకి రాకేష్ రెడ్డి రాజీనామా..

వరంగల్ వాయిస్, హనుమకొండ : భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్ రెడ్డి ప్రకటించారు. బుధవారం హనుమకొండలోని హరిత హెూటల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వరంగల్ పశ్చిమ టికెట్ రాకపోవడంతో భావోద్వేగానికి గురై, కంటతడి పెట్టారు. తన కార్యకర్తలతో కలిసి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పొమ్మన లేక పొగ పెట్టారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. టికెట్ ఇవ్వకపోగా కనీసం పలకరించే వారే కరువయ్యారంటూ మదన పడ్డారు. 11 ఏండ్ల ప్రస్థానంలో ఏ కార్యక్రమం ఇచ్చినా నిబద్ధతతో శక్తి వంచన లేకుండా పని చేశానని వెల్లడించారు. పార్టీనే కుటుంబంగా భావించానని, కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా చూసుకున్నానన్నారు. టికెట్ అడిగిన పాపానికి పార్టీ నన్ను పక్కన పెట్టిందన్నారు. సర్వేల ఆధారంగానే టికెట్ ఇస్తామని ప్రకటించారు. మూడు సర్వేల్లో నా పేరే ఉంది. సర్వేలు, పబ్లిక్ టాక్ మొత్తం నా వైపే ఉందన్నారు. టికెట్ ప్రకటించడానికి 25 రోజుల ముందు కమిటీ రాకేశ్ రెడ్డి పేరుతోనే రిపోర్ట్ ఇచ్చింది. అయినా చివరి నిమిషంలో టికెట్ చేజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ లో సిద్ధాంతాలు లేవంటూ మండిపడ్డారు. అసలు బీజేపీకి భవిష్యత్తే లేదన్నారు. జిల్లా బీజేపీని ఒకాయన 30 ఏళ్లుగా శాసిస్తున్నారని, ఆయనే ఈ పార్టీకి పట్టిన శని అని ఆరోపించారు. సిద్ధాంతం పేరు చెప్పి బానిసలుగా మారుస్తున్నారన్నారు. బీజేపీలో ఎవరికీ అవకాశాలు లేవన్నారు. ఇక ముందు కూడా రావన్నారు. 2019 లో పాలుగు ఎంపీ స్థానాల్లో గెలిచిన బీజేపీకి మంచి అవకాశాలు వచ్చినా వర్గ పోరుతో పార్టీని భూ స్థాపితం చేశారని మండిపడ్డారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ..

కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ కేటాయించకపోవడంతో అసహనానికి గురైన మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అధిష్ఠానం పునరాలోచన చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. హనుమకొండ రాయపుర జక్రీయ ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కు అమ్ముడుపోయిన నాయకుడికి టికెట్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కష్టకాలంలో ఆదుకున్న వారికే టికెట్ ఇస్తామని చెప్పిన రాహుల్ గాంధీ బీజేపీ తొత్తుకు టికెట్ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నప్పటికీ మోసం చేసిన వారికి టికెట్ ఇస్తే గెలవరన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం పునరాలోచించాలని కోరారు. అవసరమైతే ఇండిపెండెంట్ గా, లేదంటే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీలో ఉంటానంటూ ప్రకటించారు. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే సొంతంగా రూ.50వేల కోట్ల నిధులతో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ కట్టిస్తానని, అదేవిధంగా ప్రతి డివిజన్ లో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ ప్రెసిడెంట్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, జంగా అభిమానులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తోట సుధాకర్‌కు ప్రతిభా పురస్కారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజాపక్షం దినపత్రిక ఐదో వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ వార్తా కథనాలు అందించినందుకు గాను జిల్లా ప్రతినిధి తోట సుధాకర్ కు మరోసారి ప్రతిభా పురస్కారాన్ని అందించారు. హైదరాబాద్ బండ్లగూడలో జరిగిన వార్షికోత్సవ సదస్సులో ఈ మేరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి డి.రాజా చేతుల మీదుగా ప్రత్యేక బహుమతిని, నగదు పురస్కారాన్ని సుధాకర్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పత్రిక సంపాదకులు, ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ అజీజ్ పాషా, మాజీ ఎమ్మెల్యేలు చాడ వెంకట్ రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, పత్రిక గవర్నింగ్ బాడీ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, నవచేతన విజ్ఞాన సమితి కార్యదర్శి బీఎస్ఆర్ మోహన్ రెడ్డి, జీఎం మదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ ను పలువురు అభినందించారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ఉత్పత్తులను కొనుగోలు చేయడంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ముందు ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటి, ఏనుమాముల, వరంగల్ లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె లాంఛనంగా ప్రారంభించారు. నిబంధనలకు కట్టుబడి రైతుల నుంచి పత్తి ఉత్పత్తులను కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని తెలిపారు. రైతులకు అసౌకర్యం కలగకుండా పత్తిని కొనుగోలు చేయాలని మార్కెటింగ్, సీసీఐ అధికారులకు ఆమె సూచించారు. నాణ్యతమైన పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సీసీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ దవే, అసిస్టెంట్ మేనేజర్ సచిన్ షిండే, ఇ.మల్లేశం, వరంగల్ మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు అజ్మీర రాజు, ప్రాంతీయ ఉప సంచాలకులు పి.ప్రసాద్ రావు, ఉన్నత శ్రేణి కార్యదర్శి బీవీ రాహుల్, గ్రేడ్-2 కార్యదర్శులు ఎండి.బియాబాని, శ్రీరామోజు రాము, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు, ప్రతినిధులు, సీసీఐ, మార్కెట్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

## హాజరైన సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో బుధవారం ఉదయం గణేష్ శర్మ ఆధ్వర్యంలో సిద్ధి గణపతి, అభయ ఆంజనేయ స్వామి మూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. వేద బ్రాహ్మణులు, రుత్వికులు ఎం.శంకర శర్మ, ఎ.భాస్కర శర్మ, వి.వెంకన్న శర్మ, వి.గోపి శర్మ, సాయి చరణ్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యహవచనం, నవగ్రహారాధన, చతుష్షష్టి పూజ, వాస్తు క్షేత్ర పాలక మంటపారాధన, తదితర పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ దిడ్డి శ్రవణ్, డాక్టర్ కె.తిరుపతి రెడ్డి, డాక్టర్ పోలా నటరాజ్, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ బందెల మోహన్ రావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ ఆర్ దుస్సా, డాక్టర్ మాధవి, డాక్టర్ సంధ్య, డాక్టర్ జి.శ్రవణ్, డాక్టర్ అజిత్, డాక్టర్ రవీందర్, నవీన్, డాక్టర్ స్వర్ణలత, పోలా శార్వాణి, డాక్టర్ లక్ష్మీదీపక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు పూర్ణచందర్**



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు పూర్ణచందర్ సూచించారు. బుధవారం కరీమాబాద్ కుడా కార్యాలయంలో ఉర్సు కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం నుంచి కార్మికులకు అందే ప్రతి బెనిఫిట్ ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రైనింగ్ ఇన్చార్జి డి.గోపల్ తోపాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com